# <u>పత్రికా ప్రకటన</u>

**తేది.06.02.2018.**

## <u>438 కిలోల గంజాయిని పట్టుకున్న విజయవాడ నగర పోలీసులు</u>

విశాఖపట్నం జిల్లా నర్సీపట్నం మరియు భీమిలి ఏజెన్సీ ప్రాంతాలను కేంద్రంగా చేసుకుని హైదరాబాద్‌కు రెండు కార్లలో అక్రమంగా తరలిస్తున్న 438 కిలోల గంజాయిని ది. 06. 02. 2018న విజయవాడ మాచవరం పోలీసులు చాకచక్యంగా పట్టుకోవడంతో పాటు, గంజాయి రవాణా చేస్తున్న నలుగురు వ్యక్తులు జెల్లి నాగసంతోష్, ఫ్రాన్సిస్ సాల్మన్, గంట అజయ్ కుమార్, తర్ర నాగేశ్వరరావులను అదుపులోకి తీసుకోవడం జరిగింది.

ఈ మధ్య కాలంలో గంజాయి అక్రమ రవాణాపై దృష్టిసారించిన విజయవాడ పోలీసులు ముఖ్యమైన కమీషనరేట్ పరిధిలో నిఘా ఏర్పాటు చేయడం ద్వారా వివిధ ప్రాంతాల నుండి నగరం మీదుగా రవాణా చేస్తున్న గంజాయిని పెద్ద మొత్తంలో పట్టుకుని, నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఈ క్రమంలోనే గంజాయి రవాణా గురించి మాచవరం ఇన్‌స్పెక్టర్‌కు అందిన పక్కా సమాచారం మేరకు నిఘా ఏర్పాటు చేసి ది. 06. 02. 2018న రామవరప్పాడు రింగ్ సమీపంలోని హోటల్ ఇనోటెల్ వద్ద నిఘా ఏర్పాటు చేసి గంజాయి తరలిస్తున్న రెండు టయోటా కార్లను (నెం. ఏపి31డిఎం 3576 మరియు ఏపి31సిఎల్ 2158)ను ఆపి తనిఖీ నిర్వహించి గంజాయిని గుర్తించడం జరిగింది. అనంతరం రెండు కార్లలో సర్ధిన 438 కేజీల గంజాయిని, 5 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకోవడంతో పాటు నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఈ కేసులో పరారీలో ఉన్న మరికొంత మంది వ్యక్తులను పట్టుకునేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది.

--xx--